06ATP27_06ATP27.qxd 29-05-2023 PM 10:57 Page 1



## ప్రారంభమైన వేరుశనక్కాయల పంపిణీ


వేరుశనక్కాయలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిమర్రి, మే 29 ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు నాణ్యమైన వేరుశనక్కాయలు తీసుకుని అధిక దిగుబడి వచ్చేలా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమాదేవి కోరారు. సోమవారం తాడిమర్రి ఆర్బికెలో జరిగిన వేరుశనక్కాయలపంపిణీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల వైకాపా నాయకులు పెద్ద ఓబులేసు, మోదుగులకుంట శివారెడ్డి, తాడిమర్రి మండల ఉపాధ్యక్షులు లక్ష్మన్న తదతర నాయకులు పాల్గొని రైతులకు విత్తన వేరుశనగ అందజేశారు. ఈ సందర్భంగా 504 మంది రైతులకు 1498 వేరుశనగ బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బికె సిబ్బంది, వ్యవసాయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి రోజున 168మంది రైతులకు 497బస్తాలు పంపిణీ

### విత్తన కాయల పంపిణీ ప్రారంభించిన ఎంపిపి, జెడ్పిటిసి


రైతులకు విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్న ఎంపిపి, జెడ్పిటిసి

**బత్తలపల్లి, మే 29 ప్రభాతార్త :** ఖరీఫ్ సీజను కోసంప్రభుత్వం సబ్సీడీపై అందిస్తోన్న వేరుశన విత్తన కాయలను మండలంలో మొదటి రోజున 168మంది రైతులకు 497బస్తాలు పంపిణీ చేసినట్లు ఏఓ ఓబిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని అన్ని ఆర్బీకేలలో నమోదు చేసుకున్న రైతులకు విత్తన వేరుశనగకాయల పంపిణీని ప్రారంభించారు. బత్తలపల్లిలోని ఆర్బీకేలో ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ శ్రీరాములులు ముఖ్య అతిథులుగా హజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలానికి 1100క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయలు కే 6 రకం వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం 40శాతం రాయితీతో విత్తన కాయలను రైతులకు అందిస్తోందన్నారు. వేరుశనగ పంట సాగుకు అవసరమైన విత్తన కాయలతో పాటు ఎరువులు రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో వున్నాయన్నారు. మండలవ్యాప్తంగా అన్ని ఆర్బీకేల పరిధిలో 348మంది రైతులు 1044బస్తాలకు నమోదు చేసుకున్నారన్నారు. మొదటి రోజున 168మంది రైతులకు 497బస్తాలు పంపిణీ చేశామన్నారు. మండలానికి 3500క్వింటాళ్ల వేరుశనగ అవసరం కాగా ఇప్పటి వరకు 1100క్వింటాళ్లు అందుబాటులో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జయరామిరెడ్డి, వెంకట రంగారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, ఏఈఓ వీరాజనేయులు, విఏఏలు హరిప్రియ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఖాతాల భూములను సరి చేస్తాం

**అగళి, మే 29 ప్రభాతవార్త :** రైతులకు సంబంధించిన భూములు అటు పట్టా.. ఇటు అసైన్డ్ భూములు రెండు లక్షల ఖాతాల్లోకి వెళ్లాయి. వాటిని రైతుల వద్ద ఉన్న రికార్డులను బట్టి సరి చేసి వారికి 1బిలు, పట్టా పాసుబుక్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దారు జీలాని,డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావులు తెలిపారు. 2015, 16 సంవత్సరాల్లో 1బి ఉన్న రైతులకు ఆధార్ అనుసంధానం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్ణయించగా అందులో అప్పుడు కొంత మంది రైతులు 1బికి ఆధార్ ఫీడింగ్ చేసుకోకపోవడం కర్ణాటక ప్రాంతంలో ఉన్న రైతులకు సమాచారం తెలియకపోవడంతో వారు అనుసంధానం చేసుకోలేదు. అందుకే అప్పుడున్న రెవెన్యూ అధికారులు అలాంటి భూములను రెండు లక్షల ఖాతాల్లోకి మళ్లించారు. అన్నదమ్ములు సక్రమంగా పార్టీషియన్ చేసుకోకపోవడంతో పట్టా భూములను కూడా 1బికి ఆధార్ లింక్ చేసుకోని కారణంగా డాక్యుమెంట్లు లేని భూములను రెండు లక్షల ఖాతాల్లోకి వెళ్లాయి. కొందరి భూములు రెండు లక్షల ఖాతాల్లోకి కాక వెబ్ ల్యాండులో లేవు, మరికొందరివి సక్రమమైన డాక్యుమెంట్లను అందించక పోవడంతో సర్వే నెంబర్లు లేకుండా పోయాయి. అలాంటి భూములన్నింటినీ తిరిగి సరి చేసుకోవాలంటే డైక్లాండ్, అడంగల్‌లో తిరిగి డాక్యుమెంట్లను ఎంజాయిమెంట్ సర్టిఫికెట్లను సరి చేసుకుని రీ ఎంట్రీ చేసుకోవచ్చు. దీంతోపాటు కరెక్షన్ ఆఫ్ అడంగల్ వీటన్నింటినీ సరి చేసుకుంటే వారికి సర్వే నెంబర్లను పునరుద్దరించ వచ్చు. కావున రైతులు తమ దగ్గర ఉన్న డాక్యుమెంట్లతోపాటు లింక్ డాక్యుమెంట్లు, డైక్లాడ్ కాపీ, అడంగల్‌కాపీలను రెవెన్యూ అధికారుల వద్దకు తీసుకెళ్తే రెండు లక్షల ఖాతాల్లో ఉన్న భూములను సరి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ


పంపిణీ చేస్తున్న ఏఓ, సర్పంచు

**అగళి, మే 29 ప్రభాత వార్త :** మండల పరిధిలోని హెచ్‌డి హళ్లి పంచాయితీ ఆర్‌బికె కేంద్రంలో రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సబ్సిడిపై అందించే విత్తన వేరుశనగ కాయలను ఏఓ శేఖర్‌నాయక్, సచివాలయ ఉద్యోగి సాయి, సర్పంచు రామకృష్ణప్పలు రైతులకు వేరుశనక్కాయలను పంపిణీ చేశారు. వేరుశనక్కాయలతోపాటు ట్రైకోడర్మా విత్తన శుద్ధి మందును రైతులకు అందజేశారు. రైతులు ఈ విత్తన కాయలను సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడిని సాధించాలని ఏఓ అన్నారు.

## అంజన్నకు ఘనంగా జ్యోతుల ఉత్సవం


శ్రీ ఆంజినేయస్వామికి జోతులు మోస్తున్న మహిళలు

**మడకశిర టౌన్, మే 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మణురు గ్రామంలో భక్తుల ఇలవేల్పు, ఆరాధ్య వైభవంగా వెలగొందుతు, విరాజిల్లుతూ వస్తున్న అంని పుత్రుడుకి గ్రామీణ మహిళలు జ్యోతులతో హారతులిచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉత్సవంలో భాగంగా అంజన్న ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. ఆలయంలోని అంజని పుత్రుని మూల విరాట్‌కు రంగురంగుల, సువాసనలు వెదజల్లే, భక్తుల మదిని కట్టి పడివేసే వివిధ రకాల పూల మాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవం పురస్కరించుకుని సోమవారం ఉదయం నుండే మహిళలు భక్తి ప్రవత్తుల నడుమ, ఉపవాస దీక్షతో, తీపి పిండి వంటకంతో ప్రత్యేకంగా జ్యోతులను తయారు చేసుకుని నెత్తిన ఉంచుకుని హనుమాన్ చాలీసాను పటిస్తు, ఊరేగింపుగా జ్యోతులను మోసుకు వచ్చి, ఆలయ ప్రాంగణంలో ప్రదిక్షణలు చేసి స్వామివారికి సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.

## వైద్యసిబ్బంది నిరాహారదీక్ష

**గుత్తి, మే 29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గుత్తి యూనిట్ అధ్యక్షులు డాక్టర్ యల్లప్ప మాట్లాడుతూ సిపిఎస్ రద్దు పరిచి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా 1993 కంటే నియమితులైన ఎన్ఎంఆర్ డైలీవేజెస్ ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరించాలన్నారు. డిఎస్‌సి ద్వారా నియమితులైన కంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి 12వవేతన సవరణ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, లోకేష్, నరసింహులు, దేవదాసు, రాఘవరెడ్డి, శ్రీరాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు దారి చూపండి

### - సబ్ కలెక్టర్ కార్తిక్‌కు రైతుల వినతి


సబ్ కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న రైతులు

**పెనుకొండ, మే 29 ప్రభాతవార్త :** వ్యవసాయ పనులు చేసుకోవడానికి తమ పొలాలకు వెళ్లాలంటే దారి లేదని తమకు దారి చూపాలని పెనుకొండ మండలం శెట్టిపల్లి గ్రామ రైతులు సబ్‌కలెక్టర్ కార్తిక్‌ను కోరారు. సోమవారం సబ్ కలెక్టర్‌కు రైతులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామ సమీపంలో దాదాపు 20 మంది రైతులు 1000 ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ పొలాలకు వెళ్లాలంటే సర్వే నెంబర్ 325 గల ప్రభుత్వ భూమి నుంచి వెళ్లాలన్నారు. ఈ భూమిని తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక మహిళ ఆక్రమించుకుని దారి వదలడం లేదని వారు ఆరోపించారు. పక్కన ఉన్న రైతులు దారి వదలడానికి సిద్ధంగాఉన్నారన్నారు. ఆ మహిళ మాత్రం దారి వదిలేది లేదంటూ మీ ఇష్టం వచ్చింది చేసుకోండని అంటోందని విమర్శించారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేసుకునేందుకు సీజన్ ప్రారంభమైందని, స్పందించి తమకు న్యాయం చేసి దారి చూపాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ తహశీల్దారు స్వర్ణలతకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, చిన్న పోతున్న, ఆదిశేషు, నాగప్ప, కిష్టప్ప, సాకమ్మ, హనుమంతు, రామయ్య,పార్వతమ్మ, గోవిందు, వినోద్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనపై రైతులకు అవగాహన రాష్ట్ర కమిటీలో చంద్రశేఖర్


ఎస్.చంద్రశేఖర్

**మడకశిర మే 29 ప్రభాతవార్త;** బిజెపి కేంద్ర పార్టీ సూచన మేరకు కిసాన్ మోర్చా తరపున మార్కెట్ మార్డ్ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు గత 9 సంవత్సరాల పాలనపై గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి మార్కెట్ యార్డులలో రైతు భరోసా కేంద్రాలను సందర్శించి అక్కడి రైతులకు కూడా అవగాహన కల్పించే కార్యక్రమ కమిటీలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకత్వం కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ను నియమించిందని ఈసందర్భంగా ఆయన తెలియజేశారు. పై కార్యక్రమాలకు రాష్ట్ర ఇంఛార్జ్‌గా నన్ను నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజుకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసాన్ మోర్చా ఇంఛార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డికి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డికి, జిల్లా ఇంఛార్జ్ నాగోతు రమేష్‌నాయుడుకి, జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్ రెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అధిష్ఠానం నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో అమలు పరచిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## రైతులకు పంట నష్టపరిహారాన్ని త్వరగా ఇప్పించండి

### - గ్రీవెన్స్ డేలో వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు


వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**ధర్మవరం, మే 29, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో అకాల వర్షల వలన, ఈదురు గాలుల వలన నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి రమణ మాట్లాడుతూ అకాల వర్షల వలన,ఈదురు గాలుల వలన 32 మండలాలలోని మామాడి,అరటి,చీని తదితర పంటలు రైతులకు చేతికి అందక ఎంతో మంది రైతులు నష్టపోయరని,కావున ప్రభుత్వ అధికారులు గ్రామీణ ప్రాంతాలలోని అన్ని పంటలను పరిశీలించి వెంటనే నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అందుకు కలెక్టర్ వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇన్పుట్ సబ్సిడీ.ఇన్సూరెన్స్,పంట నష్ట పరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించే విధంగా కలెక్టర్ చోరవ చూపాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం కాటమయ్య,ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.గోవిందరెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు బండల వెంకటేష్,రైతులు వంకటేష్,రామాంజినేయులు, అక్కినారాయణ. శ్రీరాములు, సుబ్బరాయుడు,అనిల్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా జగనన్నకు మద్దతుగా వైసీపీ ఆధ్వర్యంలో ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం,మే 29,ప్రభాతవార్త:** పట్టణంలో స్థానిక శివానగన్ శివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం పేద్ద ఎత్తున కార్యకర్తలతో కలసి పేదవాడికి అండగా జగనన్నకు మద్దతుగా వైసీపీ ఆధ్వర్యంలో ర్యాలీని తేరు బజారు,అంజమన్ సర్కిల్,ఎన్టీఆర్ సర్కిల్,కళాజ్యోతి మీదుగా సాగి పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద గల అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ముంగిచారు.అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు మౌలిక వసతుల సదుపాయాలు,పేదలకు ఇంటి స్థలాలు మంజూరు,అభివృద్ధి పథకాలు ఎవరు చేశారో మీరే గమనించాలని అన్నారు.ఇక్కడ టీడీపీ ప్రభుత్వమా వైసీపీ ప్రభుత్వము అన్నది కాదని ప్రజలకు న్యాయం చేసామా లేదా అన్నది ముఖ్యమని,మీరు తింటున్న కంచం మీద ప్రమాణం చేసి చెప్పగలరు అని గర్వంగా తన హాయాంలో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలను మంజూరు చేసి.గృహాలను చేసిన ఘనత వైసీపీ పార్టీదే అని మరోసారి గుర్తు చేశారు.నిన్న జరిగిన మహానాడు కార్యక్రమంలో టీడీపీ అధికారంలోకి వస్తే వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను పూర్తిగా రద్దు పరుస్తామని చెప్పుకోవడం సిగ్గుచేటని మా పార్టీ హాయాంలో ఇచ్చిన పట్టాలను రద్దు చేసే అధికారం ఎవరికి ఉందదని తెలిసినా ప్రజలను మభ్య పెంట్టేందుకు అలాంటి మాటలు చెప్పుకోవడం సిగ్గుచేటని అయన అన్నారు.అదే విదంగా చంద్రబాబు నాయుడు,లోకేష్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాకా అమలు చేసే పథకాలపై భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మన పథకాలను ఇస్తామని ప్రకటన చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.నీ పార్టీకే గ్యారెంటీ లేనప్పుడు ప్రజలకు నువ్వేం గ్యారెంటీ ఇస్తావని ఆయన పేర్కొన్నారు.ప్రజందరూ ఒకటే గుర్తుపెట్టుకోవాలని మీకు వైసీపీ ప్రభుత్వంలో మంచి జరిగింది అంటే మాకు మద్దతు తెలపాలని గత 14 సంవత్సరాలు టీడీపీ అధికారంలో ఉన్న ప్రజలకు వరగబెట్టింది ఏమి లేదని అందుకే టీడీపీ కాలం చెల్లిందని వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన ప్రజలకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోటి బాబు,గుర్రం శ్రీనివాసులు,ఉడుముల రామచంద్ర,తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ భాగ్యలక్ష్మి,వైస్ చైర్యన్ నాగరాజు,కౌన్సిలర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం మున్సిపాలిటి తాత్కాలిక చైర్‌ప్సన్‌గా యర్రగుంట్ల భాగ్యలక్ష్మి


మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న యర్రగుంట్ల భాగ్యలక్ష్మి

**ధర్మవరం,మే 29,ప్రభాతవార్త:** ధర్మవరం పట్టణ మున్సిపాలిటి చైర్‌పర్సన్ లింగం నిర్మల ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు.ఆమె రాజీనామాను గత నెల 5న జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలపడం జరిగింది.మున్సిపల్ యాక్ట్ ప్రకారం చైర్ పర్సన్ 10రోజుల ంటే ఏక్కువ విధులకు హాజరు కాని పక్షంలో,లేదా అసమర్ధ పరిస్థితుల లో వైస్ చైర్మన్‌లలో ఒకరికి బాధ్యతలు అప్పగించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి వై శ్రీలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న యర్రగుంట్ల భాగ్యలక్ష్మికి తాత్కాలిక మున్సిపల్ చైర్మన్‌గా నియమిస్తూ ఈ నెల 26న ఉత్తర్వులు జారీ చేసిన విధితమే బాధ్యతలు తీసుకోనేందుకు మంచి రోజులు లేకపోవడంతో నేడు బాధ్యతలు తీసుకోవడం జరిగిందని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి శ్రీలక్ష్మి తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అయ్యేంత వరకు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి ధర్మవర ం పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతాలని ఆమె తెలిపారు.

## గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం


గ్రంథలయంలో విజ్ఞాణ శిబిరం దృశ్యం

**అమరావురం, మే 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి ఇబ్రహీమ్ అధ్వర్యంలో గ్రంథాలయ వేశవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు చంద్రప్ప,యోగా శిక్షణ నిపుణులు కిషోర్ పాల్గొని ప్రభుత్వం వేశవి శిబిరాల ద్వారా విద్యార్థులకు యోగాతో పాటు వివిద సాంస్కృతిక కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకోచ్చినట్లు వారు తెలిపారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు.

## వేరుశెనగ విత్తన కాయల పంపిణీ ప్రారంభం


వేరుశెనగ విత్తన కాయలు పంపిణి దృశ్యం

**అమరావురం, మే 29,ప్రభాతవార్త:** మండల పరిధిలో బసవనపల్లి రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ అధికారి మంజునాథ్ అధ్వర్యంలో వేరుశెనగ విత్తన కాయల పంపిణి కార్యక్రమానికి ఏంపీపీ ఈరన్న,ఎంపీటీసీ స్వారక్క నరసింహామూర్తిలు సోమవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 15 రైతు భరోసా కేంద్రాల్లో 1000క్వింటాళ్లు వేరుశెనగ విత్తన కాయ ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు త్వరలోనే 2000 వేల క్వింటాళ్లు వేరుశెనగ విత్తన కాయ ప్రభుత్వం సరపరా చేయునున్నట్లు అయన తెలిపారు.ఎంపీపీ, జడ్పిటీసీలు మాట్లాడుతూ ప్రభుత్వం కరీఫ్ సీజన్‌లో రైతులకు సబ్సిసీడి ద్వారా విత్తన కాయలను అందజేయునున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం నందు సర్పంచ్ భాగ్యమ్మనరసింహమూర్తి,పెలుబండ ప్రసాద్,పిడి నరసింహమూర్తి,గ్రామ కార్యదర్శి శ్రీరాములు,ఎంపీటీసీలు నరసింహమూర్తి,లింగారాజు,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా శ్రేణుల భారీ ర్యాలీ


వైకాపా శ్రేణులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహాన్ రెడ్డి తన పదవీ కాలం చేపట్టి నాలుగేళ్లు అయిన సందర్భంగా అదే విధంగా అమరావతిలో పేదలకు 50 వేల పట్టాల పంపిణీ సందర్భంగా వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీశ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి అతిథి గృహం నుండి గాంధీచౌక్, రాజీవ్‌సర్కిల్, ఎన్‌టిఆర్ సర్ి కల్ మీదుగా గుత్తి ఆర్ఎస్ వరకు మోటర్‌సైకిల్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి కేక్ కట్ చేశారు. భవిష్యత్తులో జగన్ ప్రభుత్వం మరోమారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, సచివాలయం క్లస్టర్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్య, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, అంజి, సివి రంగారెడ్డి, హుసేన్, కౌన్సిలర్లు నదిముల్లా ఫారుక్, వరదరాజులు, వాల్మీకి శివ, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, నరేష్, అంజల, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు పిఎఫ్ చెల్లించాలి


అధికారులకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 29 ప్రభాత వార్త :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు ప్రభుత్వ నీటి సరఫరా ప్రాజెక్టుల కింద పనిచేస్తున్న కార్మికుల పిఎఫ్ చెల్లించాలని సిఐటియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఓబులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలోని పిఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాసనాయక్‌కు వినతిపత్రం అందచేశారు. శ్రీరామిరెడ్డి, సత్యసాయి ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులకు బకాయిలు వున్నాయన్నారు. సంబంధిత కాం ట్రాక్టర్లు చర్యలు తీసుకుని కారి ్మకులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు తిప్పేస్వామి, నిర్మల, నాగరాజు, రంగస్వామి, నబీరసూల్, తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి లేక ఇబ్బందులు పడుతున్న రైతులు


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**రామగిరి, మే 29 ప్రభాతవార్త :** మండలం గ్రీవెన్స్‌లో మండల తహశీల్దారుకి రామగిరి మండలంలోని నసనకోట పేరూరు వెటర్నరీ డాక్టర్లు లేనందువల్ల పేరూరు గ్రామంలో పదివేల గొర్రెలు, రెండు వేల ఆవులు, ఎద్దులు, పశువులు ఉన్నవి వెటర్నరీ డాక్టర్ లేక రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయంపై మండల తహశీల్దారుకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బెల్లం మహాదేవ్, రాప్తాడు నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు వడ్ల గోవిందు, రామగిరి మండలం రైతు సంఘం అధ్యక్షులు బాలకొండ మల్లికార్జున, ప్రధాన కార్దయర్శిరైతు సంఘం చింతకాయల ముత్యాలప్ప, రైతులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభం


విత్తన వేరుశెనగను ప్రారంభించిన ఎంపీపీ చంద్రశేఖర్,వ్యవసాయ అధికారి నివేదిత

**రొద్దం,మే 29,ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు ఎంపీపీ చంద్రశేఖర్,ఎమ్మార్వో అనంత చారి,ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్,సర్పంచ్ రూపా వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభించారు.ఈ రోజు నుండి రైతు భరోసా కేంద్రల నందు వేరుశెనగ విత్తనం పంపిణీ జరుగుతుందని విత్తనం అవసరమైన రైతులు స్థానిక రైతుభరోసాకేంద్రాలయందు సంప్రదించి వేరుశనగ తీసుకోని సద్వినియోగంచేసుకోవాలని వ్యవసాయఅధికారి నివేదిత తెలిపారు.ఈ కార్యక్రమంలో మారుతిరెడ్డి,వైస్ ఎంపీపీ హరిత అంజనరెడ్డి,సింగల్ విండో ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ,ఏఈఓ అంజాద్ ఆర్బికే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ


వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామగిరి, మే 29 ప్రభాతవార్త :** మండలం రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్-2023 రాయితీ వేరుశనగ, మినికిట్స్ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచు మేనుగ నాగ రాజు, ఎంపిపి కర్రెన్న, జడ్పిటిసి నాగార్జున, మండల అగ్రి అడ్వజరీ బోర్డు చైర్మన్ నరసింహ మూర్తి, ఉపసర్పంచు రామాంజినేయులు, రైతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా రైతులందరూ విత్తన సబ్సిడి వేరుశనగ కాయల కొరకు రైతు భరోసా కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకుని కాయలను తీసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

## సబ్సిడి విత్తన వేరుశనగ కాయలు పంపిణీ


విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**గుడిబండ, మే 29 ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వం నుంచి వచ్చిన సబ్సిడి విత్తన వేరుశనగ కాయలను రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేశారు. ఈ క్రమంలో మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు విత్తన వేరుశనగ కాయలను రైతులకు అందించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.. మండలంలోని 1632 మంది రైతులకు 1200 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశామని, అలాగే సమయానుకూలంగా వర్షాలు కురుస్తున్నాయని కావున ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకుని త్వరితగతిన వ్యవసాయ భూమిని చదును చేసుకుని ముందస్తుగా పంటలు వేసుకుని రైతులు అధిక దిగుబడిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, సర్పంచులు కవితా ఓబన్న, సతీష్‌బాబు, లక్ష్మినారాయణ, రైతు భరసా కేంద్రం అసిస్టెంట్లు సంధ్యారాణి, నరసింహమూర్తి, నాగమణి, తదితర రైతులు పాల్గొన్నారు.

## కుక్క అడ్డొచ్చి ఆటో బోల్తా

### - ఇద్దరికి తీవ్ర గాయాలు,ముగ్గురికి స్వల్ప గాయాలు


ప్రమాధానిరి గురైనా ఆటో.తీవ్రంగా గాయపడ్డ మహిళ

**గోరంట్ల,మే 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రోడ్డు మలుపులో ప్రయాణిస్తున్న ఆటోకు కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు,ముగ్గురికి స్వల్ప గాయాలైనట్టు క్షతగాత్రుల బంధువులు తెలిపారు.బంధువులు తెలిపిన వివరాల మేరకు సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందినవారు.వీరు ప్రవేట్ ఫైనాన్స్‌లో లోను నిమిత్తమై గోరంట్లకు తమ సొంత అప్పి ఆటోలో శంకర్ నాయక్ డ్రైవింగ్ చేస్తూ వస్తు మార్గంలో హిందూపురం-గోరంట్ల ప్రధాన రహదారి గుమ్మయ్య గారి పల్లి విల్లాస్ వద్ద రోడ్డు మలుపువద్దకు వచ్చేసరికి ప్రయానిస్తున్న ఆటోకు కుక్క ఆడ్డు రావడంతో ఆటో బోల్తా పడిందని.ఇటోలో ముగ్గురు మహిళలు ఉమామహేశ్వరి,మంజూల, వనజ,సంజీవప్ప,శంకర్ నాయక్ గాయాలైనట్లు,వెంటనే 108 సాయంతో స్థానికి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోని వచ్చి ప్రథమ చికిత్స అందించారు.వారిలో ఉమామహేశ్వరి,ఆటో నడుపుతున్న శంకర్ నాయక్‌లకు తీవ్రంగా గాయపడ్డంతో హిందూపురం ప్రభుత్వ అసుపత్రికి రెఫర్ చేసినట్లు బంధువులు తెలిపారు.

## రైతులకు ఖరీఫ్ సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ


వేరుశెనగ కాయలను పంపిణి చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, మే 29, ప్రభాతవార్త:** పట్టణంలోని రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలను మండల వ్యవసాయ అధికారి ఎన్.మహాబూబ్ బాషా సమక్షంలో అగ్రికల్చర్ గోడౌన్ నందు మండల అగ్రి అడ్వైజరీ చైర్మన్ పోతుల రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు సోమవారం పంపిణీ చేశారు.గోరంట్ల మండలమునకు 4387 క్వింటాళ్లు కే6 రకం మంజూరు చేయగా ఇప్పటి వరకు 1953 మంది రైతులకు అన్ని ఆర్బికే కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.వారికి 1673 క్వింటాళ్ల వేరుశెనగ కాయలు పంపిణీ చేస్తామని,రిజిస్ట్రేషన్ చేసు కోన్న ప్రతి రైతుకు కూడా వేరుశెనగ కాయలను ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఏంపీపీ ప్రమీలామూర్తి,జడ్పిటిసి పాళె జయరాం నాయక్,మండల అగ్రి అడ్వైజరీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి,సహాయ వ్యవసాయ సంచాలకులు(రెగ్యులర్)హిందూపురం అల్తాపల్లి ఖాన్,తహశీల్దార్ రంగనాయకులు,ఏంపీడీఓ రఘునాథ గుప్తా,వెంకటరంగారెడ్డి,అర్‌బికే సిబ్బంది,గౌతమ్ నాయక్,వైష్ణవి,అధ్విని, లక్ష్మినారాయణ, నరసింహులు, అస్వర్ధ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చీని పంటను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి

**కంబదూరు,మే 29.ప్రభాతవార్త:** మండల పరిధిలోని కురాకులపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన చీని పంటలను మండల హార్టికల్చర్ అధికారి గౌస్య పరిశీలించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఉద్యానవన రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు.ప్రధానంగా ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులు అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలని తెలియజేశారు.

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ
### - వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్



విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేస్తున్న అధికారులు

తనకల్లు, మే 29, ప్రభాతవార్త:
మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్ర మం ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ సోమవారం ఒకప్రకట నలో తెలిపారు. ఈ సందర్భ ంగా బాల సముద్రం రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసా య సలహా మండలి అధ్యక్షులు (అగ్రీ అడ్వైజరీ బోర్డ్) కొండా మలికార్జున కొక్కంటి రైతు భరోసా కేంద్రం నందు సర్పంచ్ వైవి మల్లీశ్వరమ్మ మరియు కొర్తికోట రైతు భరోసా కేంద్రం నందు సర్పంచ్ కె. లక్ష్మీనరసమ్మ, ఎంపిటిసి ఏ.ఆదినారాయణ మరియు మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చేతులు మీదుగా వేరుశనగ విత్తన కాయల పంపిణీని ప్రారంభించి రైతులకు పంపిణీచేయడం జరిగిందని ఏఓ తెలిపారు. ఈ సందర్భంగా అగ్రీ అడ్వైజరీ బోర్డ్ చైర్మెన్ కొండా మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 40శాతం సబ్సీడిపై వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తోందని, కావునా రైతులు ఈ లబ్ధిపొందాలని కోరారు. పంటసాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని తద్వారా ప్రభుత ్వం అందించే పథకాలను పొందగలరని ఆయన తెలిపారు. వేరుశనగ విత్తన కాయల కొరకు ఇప్పటి వరకు 3338 మంది రైతులు 2882.40 క్వింటాళ్ళ కొరకు నమోదు చేసుకున్నారని, నమోదు చేసుకున్న రైతులు, సబ్సీడి ధరను చెల్లించి కాయలను తీసుకెళ్ళాలని ఏఓ తెలిపారు.

## ఎంపిపి ఆధ్వర్యంలో వేరుశనగ విత్తనకాయలు పంపిణీ



వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేస్తున్న ఎంపిపి

నంబులపూలకుంట, మే 29, ప్రభాతవార్త:
వేరుశనగ వత్తన కాయాల పంపిణీ కార్యక్రమాన్ని మండలం లోని సచివాలయం 1, 2 లో ఎంపిపి ఈటె రాము ఆధ్వర ్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లా డుతూ గత ఖరీఫ్ కంటే కూడా ఈ సంవత్సరం వేరుశనగ సాగు బోరు బావుల క్రింద మరియు వర్షధారము క్రింద విస్తీర ్ణం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 1వ తేదిన రైతు భరోసా నగదును రైతులు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కనుక రైతు సోదరు లందరూ విత్తనంతో పాటు ఎరువులను కూడా రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేసి ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వ ర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో విత్తన సరఫరా సంబంధించి 2706 మంది రైతులు 2588 క్వింటాళ్ళకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అలాగే ఇదివరకే చేరిన 1100 క్వింటాలను రైతులకు ఈ రోజు నుండి పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయండి - ఎంపిపి రమణారెడ్డి



ఎం.అగ్రహారం పంచాయతీలో వేరుశనగ విత్తనకాయలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, మే 29, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఎం.అగ్రహారం, జోగన్నపట, తలమర్లవాండ్లపల్లి, ఓరువాయి పంచాయతీలో వివిధ ఆర్‌బికేలలో వేరుశనగ విత్తన కాయలను ప్రారంభించారు. అదేవిధంగా ఎం.అగ్రహారం పంచాయతీలో ఆర్‌బికే కేంద్రం నందు ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి,అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మెన్ ముస్తఫా ఆధ్వర్యంలో సోమవారం విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు పూర్తి స్థాయిలో విత్తన కాయలు అందజేయనున్నట్లు ఏఓ భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రైతుకి ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడి వేరుశనగ విత్తన కాయలను రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తన కాయలను అందిస్తుందని, రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేసుకొని వేరుశనగ విత్తన కాయలను రైతులు తమ పొలాల్లో వేసుకొని ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తన కాయలను కొనుగోలు చేసే కార్యక్రమంను జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువనా యకులు సానే హరినాథ్‌రెడ్డి, ఆర్‌బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేసిన ఎంపిపి



వేరుశనగ పంపిణీ చేస్తున్న ఎంపిపి

రాప్తాడు, మే 29 ప్రభాతవార్త
రాప్తాడు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో సోమ వారం రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం మండల ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్య నారాయణరెడ్డి ప్రారంభిం చారు. సబ్సిడి వేరుశనగ ఎంపిపి మం డల వ్యవసాయ అధికారి శుభ కర్ చేతులు మీదుగా రైతులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భర్త చిన్నపరెడ్డి

తనకల్లు, మే 29, ప్రభాతవార్త:
మండల పరిధిలోని టి.సదుము గ్రామంలో వేరుశనగ విత్తన కాయలను సోమవారం చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త చిన్నపరెడ్డి మాట్లాడుతూ రైతులపై అభిమానం, ఆప్యాయత కలిగిన వ్యక్తి ఎవరంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చున్నారు. రైతులకు రైతు భరోసాలు ఏ ముఖ్యమంత్రి చేయలేనంత కార్యక్రమాలు చేసి చూపెడుతున్న వ్యక్తి ఎవరంటే జగన్‌మోహన్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. రైతులు సకాలంలో పొలాలు దున్నుకొని వేరుశనగ విత్తన కాయలు వేసుకొని మంచి దిగుబడి తీసుకు రావాలని వారు కోరారు. ఈ రోజు సదుము గ్రామంలో 30 మంది రైతులకు వేరుశనగ కాయలు సర్పంచ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రతాప్‌కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



నల్లచెరువు ఆర్‌బికే కేంద్రం నందు విత్తన కాయలను పంపిణీని ప్రారంభిస్తున్న సర్పంచ్ పంఛరత్నమ్మ

నల్లచెరువు, మే 29, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని 1,2 ఆర్‌బికే కేంద్రాల నందు ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వం సబ్సీడి ధరలతో సరఫరా చేసిన వేరుశనగ విత్తన కాయలు సోమవారం ఆర్‌బికే కేంద్రాల నందు మేజర్ పంఛాయతీ సర్పంచ్ పంఛరత్నమ్మ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అం దిస్తున్న సబ్సీడి వేరుశెనగ విత్తన కాయలను రైతాంగాన్ని ఆదుకు నేందుకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సీడి వంటి అనేక కార్యక్రమాలను చేపట్టారన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి, వేరు శనగ విత్తన కాయలను సబ్సీడి ధరలతో రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంఛాయతీ సెక్రటరీ వసుం ధర, ఏఈఓ కవిత, అగ్రి కల్చర్ అసిస్టెంట్ భాస్కర్‌నాయక్, షాజద్ బాషా, ఆర్‌బికే సిబ్బంది,మండల నాయకులు డి.శేఖర్‌రెడ్డి,బాబురెడ్డి, ఎక్స్ ఎంపిటిసి రామచంద్రా, మల్లికార్జున, గంగులప్ప, బాబురావు, రైతులు పాల్గొన్నారు.

## దేవాదాసి మహిళల నెలసరి సహాయ ధనం రూ.3 వేలకు పెంచాలి
### - కర్ణాటక రాష్ట్ర దేవదాసి మహిళల విమోచన సంఘం డిమాండ్



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర దేవదాసి మహిళల విమోచన సంఘం గౌరవాధ్యక్షుడు యు.బసవరాజ్

బళ్లారి, మే29, ప్రభాతవార్త ; దేవదాసి మహిళలకు న్యాయయుతంగా కల్పించాల్సిన సౌలభ్యాలు ఏవీ ఆచరణకు నోచుకోవడం లేదని కర్ణాటక రాష్ట్ర దేవదాసి మహిళల విమోచన సంఘం గౌరవాధ్య క్షుడు యు.బసవరాజ్ ఆరోపించా రు. బళ్లారిలో పత్రికాభవన్‌లో సోమవారం పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన రామరాజ్యం నడుపుతామని చెప్పిన బీజేపీవా రు రావణుడి మాదిరిగా ప్రవర్తించి వెళ్లారని, కేంద్ర ప్రభుత్వం కూడా తమది రాముడినీతి ఆధారిత ప్రభుత్వమని చెబుతూ ప్రతిఘటన చేస్తున్న వారిపై లాఠీ చార్జి చేసి అరెస్టు చేసిన ఘటన నేడు పత్రికల్లో రెజ్లర్లపై అమానుషంగా ప్రవర్తించడం రాముడి ప్రవర్తన కాదా...? ఇది ఖండనీయమని తెలిపారు. గత బీజేపీ ప్రభుత్వం దేవదాసీ మహిళలకు ఉన్న అనేక సౌలభ్యాలను రద్దు చేసిందని, అందుకే ఆ ప్రభుత్వాన్ని తరిమికొట్టారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తాము విజ్ఞప్తి చేస్తున్నది ఒక్కటే.... దేవదాసి మహిళలకు బతుకు భద్రత, ఆర్థికంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినెలా చెల్లించే సహాయ ధనాన్ని రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. దేవదాసీల గుర్తింపు పున: సర్వే జరపాలని తెలిపిన ఆయన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనసంఖ్యకు అనుగుణంగా సుమారు రూ.30 వేల కోట్లు విడుదల జరుగుతున్నా దేవదాసీల పునరావాసం, వారి పిల్లల విద్యాభ్యాసం, భవిష్యత్ దృష్ట్యా విడుదల చేసే నిధుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకుని కనీసం రూ.5 వేలకు దేవదాసీలకు పెన్షన్ అందేలా ఆదేశం జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దేవదాసీ మహిళల పిల్లలకు వివాహాలు జరిగితే ప్రోత్సాహక ధనాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ, ఎస్టీ వర్గాల జన సంఖ్యకు అనుగుణంగా నిధులు విడుదల చేయాలని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని జారీలోకి తీసుకురావాలని, విద్యావంత నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు పొందేంతవరకు రూ.10 వేలు చొప్పున నిరుద్యోగభత్యం చెల్లించాలని, ఇతర అనేక డిమాండ్‌లను పరిష్కరించాలని బసవరాజ్ తెలుపుతూ నెల రోజుల్లోగా తమ డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటం చేపడతామని హెచ్చరించారు. పత్రికాగోష్టిలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి బి.మాళమ్మ, అధ్యక్షురాలు ఉలిగమ్మ, ఉపాధ్యక్షుడు జి.నాగరాజ్, జిల్లా కార్యదర్శి ఎ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

---

రైతులందరూ రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్విని యో గం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎంపిపి రైతులతో మాట్లాడుతూ.. మీకు రైతు భరోసా కేంద్రాల వల్ల ఉపయోగముందా లేదా అని అడిగారు. రైతుల ఆనందం వ్యక్తం చేస్తూచాలా ఉపయోగపడుతున్నాయని తెలియజేశారు. వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, అగ్రికల్చర్ చైర్మన్ కేశవరెడ్డి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బిసి నాయకుడు పసుపుల ఆది, నరసింహారెడ్డి, రైతు భరోసా సిబ్బంది విహెచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జయహో పెద్దన్న
### - మూడవ విడత పాదయాత్రలో అశేష జనవాహిని నడుమ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్ర - తాడిపత్రి అభివృద్ధి కోసం ఎక్కడికి పిలిచినా చర్చకు సిద్ధం - జె.సి నా సవాల్ స్వీకరిస్తే టిడిపి మీటింగ్‌కు హాజరవుతా - తాడిపత్రి అభివృద్ధి మీ హయాంలో జరిగిందా నా హయాంలో జరిగిందా అన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్



పాదయాత్రలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 29 ప్రభాతవార్త
ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన మూడవ విడత ప్రజా సంక్షేమ పాదయాత్ర చివరి రోజు సోమవారం ఉదయం తాడిపత్రి పట్టణంలోని మార్కెట్‌యార్డు నుండి అశేష జనవాహిని నడుమ ప్రారంభమై ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగింది. బస్టాండ్ సర్కిల్‌లో నిర్వహించిన భారీ బహిరంగసభకు పెద్దఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. బహిరంగసభకు ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్ ్జ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీశిశు సంక్షేమ శాఖామంత్రి ఉషాశ్రీచరణ్, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలు అశేషజనవాహినిగా తరలివచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు దృఢసంకల్పంతో పనిచేయాలన్నారు. వైసిపి పార్టీ పేదల కోసం పనిచేసే పార్టీ అన్నారు. వైసిపి జెండా మళ్లీ ఎగరాలంటే ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఎన్నుకోవాలన్నారు. ఎందుకంటే ఎన్ని ఆరోగ్య సమస్యలు వున్నా ప్రజల కోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తాడిపత్రి ప్రజలు తెలివైన వారన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే పేద బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే మళ్లీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో ఎన్నుకోవాలన్నారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కొన్ని మీడియా సంస్థలు మేనేజ్ చేసి వైసిపి ప్రభుత్వం సంక్షేమం చేస్తే శ్రీలంక అయిపోతుందని అంటారు చంద్రబాబు నాయుడు హామీలు ఇస్తే సింగపూర్ చేస్తాడు అంటున్నారన్నారు. తాడిపత్రికి ఓడరేవు తెప్పిస్తానని చెప్పనైనా చెప్పవచ్చని ఇలాంటి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మీరు తిరిగి కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా చేయండి పేద బడుగు, బలహీన వర్గాలకు కేతిరెడ్డి తోడుగా వుంటారని ఆయన తెలియచేశారు. అనంతరం మంత్రి ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ పేదలు బాగుపడ్డారంటే అది జగనన్న ప్రభుత్వంలోనే బాగుపడ్డారని మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుని గుడ్డిగా నమ్మి మోసపోవద్దని ఎన్ని హామీలైన ఇస్తాడని ప్రభుత్వం రాగానే హామీలన్నీ గంగలో కలుపుతారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల బడుగు ప్రజల కోసమే వున్నారని పొరపాటున మీరు మోసపోతే ఖచ్చితంగా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తారని ఎద్దేవా చేశారు. ప్రజలు గుడ్డిగా నమ్మి మోసపోవ ద్దన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడి పత్రి నియోజకవర్గం విభిన్నమైందన్నారు. ఎందుకంటే ఇక్కడ వున్న రాజకీయ నాయకులు జె.సి ప్రభాకర్‌రెడ్డి 30 సంవత్సరాలు ఏకదాటిగా పరిపాలించారన్నారు. అలాంటి వ్యక్తిని ఢీకొన్న ఏకైక వ్యక్తి కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రతి వైసిపి కార్యకర్తకు కృతజ ్ఞతలు తెలిపారు. ఎందుకంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నుకున్న ప్రజలందరికి కృతజ్ఞతలు తెలి పారు. ముఖ్యంగా తాడిపత్రి ప్రజలకు ఒకటి చెప్పాలన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి నియోజకవర్గాన్ని 30 సంవత్సరాలు పరిపాలించారని ముఖ్యంగా మున్సి పాలిటీకి సంబంధించిన స్థలాల్లో ఎస్‌సి, ఎస్‌టి మైనారీలకు వున్న ఆస్తులను బెదిరించి తన కుమారుడి పేరుతో రాపించు కున్నాన్నారు. విలువ గల ఆస్తులన్నీ జె.సి ప్రభాకర్‌రెడ్డి కబ్జా చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం రాకమునుపే తోపుడుబండ్లు వున ్న వ్యక్తికి పన్ను లేకుండా చేస్తామని మాట ఇచ్చామని చెప్పిన మాట ప్రకారం పన్ను లేకుండా చేసి ఆ మాట నిలబెట్టుకున్నామన్నారు. మీడియాపరంగా ఒకటి చెప్పాలని తెలుగుదేశం పార్టీ నిర్వహించే సభకు జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం పంపితే అక్కడే అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలందరి సమక్షంలో చర్చకు సిద్ధమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు తెలుసు 30 సంవత్సరాల్లో ఎంత అభివృద్ధి చేశారో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాల్లో ఎంత అభివృద్ధి చేశారో ప్రజలే న్యాయని ర్నేతలుగా ఇక్కడ వున్న టిడిపి కార్యకర్తలకు చెబుతారన్నారు. నేను వస్తే రౌడీయిజం చేస్తారన్నారు ఎక్కడ ఏం రౌడీయిజం చేశానో జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలపాలన్నారు. మళ్లీ 2024 ఎన్నికల్లో గెలిపిస్తే తాడిపత్రి నియోజకవర్గంలో ఫ్యాక్షనిజం ఊసే లేకుండా చేస్తానన్నారు. తమ కార్యకర్తల జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్‌పిటిసి రమణమ్మ, ఎంపిటిసి రవికుమార్, కౌన్సిలర్ రంగనాథరెడ్డి, వైసిపి నాయకులు కేశవరెడ్డి, మనోజ్‌కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని బిజెపి వినతి



వినతపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పుట్లూరు, మే 29 ప్రభాతవార్త
పుట్లూరు మండలంలో ప్రయాణీకుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని బిజెపి నాయకులు సోమవారం తాడిపత్రి అర్టీసి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ పుట్లూ రు మండలంలో దాదాపు 40 వేల వరకు జనాభా వుందని ప్రజ ల సౌకర్యార్థం ఉదయం, సాయ ంత్రం వేళల్లో ఆర్టీసి బస్సులు నడపాలని కోరారు. తాడిపత్రి నుండి గరుగుచి ంతలపల్లి వరకు తాడిపత్రి తక్కళపల్లి వరకు, తాడిపత్రి నుండి చింతకుంట, తాడిపత్రి నుండి మడ్డిపల్లి, జంగంరెడ్డిపేట, వెల్లుట్ల రూట్లలో బస్సు సౌకర్యం లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా రూట్ల లో బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుట్లూ రు మండల బిజెపి అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రామాంజియాదవ్, ఎస్‌సి మోర్చా మండల ప్రధాన కార్య దర్శి కుళ్లాయప్ప, ఒబిసి మోర్చా ఉపాధ్యక్షులు సుబ్బయ ్య, కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మండల ఇన్‌చార్జ్ వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తు చేసుకోండి
### - ఐకెపి ఎపిఎం వెంకటరామిరెడ్డి

పుట్లూరు, మే 29 ప్రభాతవార్త
బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన స్వయం ఉపాధి సూక్ష్మ తరహా పరిశ్రమలు స్థాపించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాయితీ, బా ్యంకు రుణాలు ఇచ్చి వారిని ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన, స్టాండ్ ఆఫ్ ఇండియా, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఐకెపి ఎపిఎం వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా కిరాణ దుకాణాలు విస్తృతం చేసుకోవడానికి, తయారీ రంగం (మిషన్స్) పిల్లర్‌వాటర్, విస్తర్లు, గ్లాసులు, స్వీట్లు, మిక్షర్ తయారీ, చేపలు వాహనంలో అమ్మకాలు చేసుకోవడానికి వాహన సౌకర్యం, జగనన్న బడుగు వికాసం పథకం కింద రాయితీపై యంత్రాలు అందచేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. కావునా ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు ఐకెపి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## .తేదేపా ఆధ్వర్యంలో మనం కార్యక్రమం



మనం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

యాడికి, మే 29 ప్రభాతవార్త
మండలంలోని వీరారెడ్డిపల్లి, కమలపాడు గ్రామాల్లో తేదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి మనం కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు మండల కన్వీనర్ రుద్రమనా యుడు తెలిపారు. క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రవ నాయుడు, స్థానిక నాయకులతో కలిసి రెండు గ్రామాల్లో గడపగ డపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీని బలపరిచి వచ్చే ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, మధురాజు, లక్ష్మణ్, దేరంగుల నాగశేఖర్, కోనఉప్పలపాడు రామాంజినేయులు, నాగలింగేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విక్రమ్, రామకృష్ణ, గోపాల్, బయపురెడ్డి, బ్రహ్మం వెంకటసుబ్బారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నారపరెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్రలో కరపత్రాల కలకలం

తాడిపత్రిఅర్బన్, మే 29 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మూడవ విడత చేపట్టిన పాదయాత్ర ముగింపు సభ సందర్భంగా తాడిపత్రిలో కరపత్రాలు కలకలం సృష్టించాయి. కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్ర వల్ల తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదని తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు కరపత్రాల రూపంలో విడుదల చేశారు. తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధి చెందింటే జె.సి చొరవతోనే అని కరపత్రాలను విడుదల చేశారు.

### కరపత్రాలు పంపిణీ చేసిన వ్యక్తులపై కేసు నమోదు

తాడిపత్రిఅర్బన్, మే 29 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేసిన వ్యక్తులపై 153-ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో పెద్దన్న, వెంకటసాయి, సుబ్రమణ్యం, శేఖర్‌లపై కేసు నమోదు చేశారు.

